# బ్రహ్మచార్లముఠా

[చిన్న కథ]

బ్రహ్మచార్లకు పూర్వం వాలఘాటు పిల్లల ప్రమేయమే ప్రాయకంగా వుండేది. ఇప్పుడు సినీమాల మూలకంగా కొత్తరీతి పిల్లల ప్రమేయంకూడా ఏర్పడి వుండడం ఈకథ ప్రస్తావిస్తూవుంది. స్త్రీసాహచర్యంకోసం లొట్టలువేస్తూంటే బ్రహ్మచారుల మనోగతభావాల్ని ఈకథ చక్కగా రూపిస్తూవుంది. దృక్‌దూతికల ద్వారా తాము స్త్రీలను ఆకర్షించవచ్చు. కాని తమ స్వాధీనంలోకివచ్చే స్త్రీ ఇతర పురుషులకు దృక్‌దూతికల్ని పంపుతుందేమో అని బ్రహ్మచారుల భయం. —సంపాదకుడు.

రచయిత:

## పురాణం కుమారరాఘవశాస్త్రి, బి.యే.

రామేశం (రామారావన్న పేరు అలాగ పరిణామం పొందిందిలెండి) ఈమధ్య కొన్నాళ్ళొక పుస్తకాల షాపు తరపున ట్రావెలింగు ఏజెంటుగా పనిచేశాడు. ఆ అవకాశం తీసుకుని చాలాఊళ్ళు తిరిగివచ్చాడు సైగల్, కె. సి. డే మొదలైనవారి హిందూస్తానీ కీర్తనలు చక్కగా అనుకరించి పాడగలిగినందువల్లా— కొంతవరకు నాటకానుభవంకూడా కలిగినవాడు కావటంచేతనూ— అక్కడక్కడ కొన్ని పరిచయాలు ఏర్పాటుచేసుకొచ్చాడు ముందు ముందెన్నడేనా పనికి రాక పోతాయా అని.

ట్రావెలింగులో తన అనుభవాలన్నీ చక్కగా నోరూరేలాగు వర్ణించి చెబుతున్నాడు రామేశం. రాజోలు తాలూకాలోని ఒక గ్రామంలో తానొక చక్కని పదహారేండ్ల అమ్మాయిని చూడ్డం తటస్థించిందిట.

వయసు వినగానే పిలకశాస్త్రికి ఒళ్లు పులకరించి రామేశానికి దగ్గరసా జరిగి శ్రవణోత్సుకుడైనాడు.

ఆ పిల్ల బాలవితంతువుట.

'పాపం' అన్నాడుశాస్త్రి.

'చిన్నపిల్లకదా? మళ్ళీ పెళ్ళి ఎందుకు చేయలేదో!' విశ్వనాథానికి ధర్మసందేహం కలిగింది.

రామేశంచెప్పాడు: 'వాళ్ళది చాల బీదకుటుంబం. ఆదుకునే చుట్టాలబలగం కూడా తక్కువే. రోజుగడిస్తే యేదుగడచినట్టుగా—అంత దీనపరిస్థితుల్లో ఉన్నారు. ఈ సంగతులన్నీ నాకా పిల్ల మేనమామవల్ల తెలిసినై. అతనికీ, నాకూ మొదట కాఫీహోటలులో పరిచయంకలిగింది. తరువాత నన్నింటికి తీసుకుపోయి నాపాట విన్నాడు. మాటలసందర్భంలో నేను కొద్దిరోజుల్లో సినీమాలోకూడా వేషం వేయబోతున్నాననీ, చాలమంది డైరెక్టర్లు నాకు తెలిసినవారేననీ బడాయిలు దంచేశాను. అతడు నన్నొక మహానటుణ్ణిగానూ, సినీమాప్రపంచంలో చాలవరకు పలుకుబడి కలవాణ్ణిగానూ భావించి ఉంటాడు. బాధ్యత వహించేట్లయితే తన మేనకోడల్ని తీసికెళ్ళి పాటా, అభినయం నేర్పుకుని సినీమాల్లో వేషాలు వేయించగలరా అని అడిగాడు. 'ఓ, అదెంత పనండీ' అని మళ్ళీ చెప్పానుకదా: 'బెజవాడ వెళ్ళి నాస్నేహితులతోకూడా ఆలోచించి ఉత్తరంరాస్తాలెండీ' అని చెప్పి వచ్చాను.

'వెంటనే మన రామేశం ఆ అనాథబాలికను పిలిపించుకుని, పెండ్లాడి, ఒక పాడుపడ్డ దేవాలయాన్ని పునరుద్ధరించినంత పుణ్యం కట్టుకోవటమే నా అభిమతం' అన్నాడు విశ్వనాథం.

'ఔను, నేనూ అదే చెప్పాలనుకుంటున్నాను' అన్నాడు పిలకశాస్త్రి.

'కాని అబ్బాయిలూ ! నాకు పెండ్లిమీద సరదా లేదోయ్ మునుపటిలాగ. ట్రావెలింగులో ఉన్నప్పుడు వివేకానందుడి జీవిత చరిత్ర చదవటం సంభవించింది. చదివిన తర్వాత నా మనస్సు మారిపోయింది. కామాన్ని జయించి నేను కూడా అలాగే ఆజన్మబ్రహ్మచారిగా ఉండాలని నిశ్చయం చేసుకున్నాను. కనుక పాపం తల్లిదండ్రులకుకూడా బరువైన ఆపిల్లను తీసుకొచ్చి, చదువూ అదీ చెప్పించి, మనస్సుకు వికాసం కల్పించి, ఆధ్యాత్మికంగా పైకి తీసుకురావాలని సంకల్పించాను. ఏమంటారు?'

ఆ నిగ్రహబుద్ధికీ, పరోపకార దీక్షకూ ముగ్ధుడై చూస్తున్నాడు విశ్వనాథం.

పిలకశాస్త్రిమాత్రం ఒక సావు గంట పకపకా నవ్వి 'జై శ్రీఅపర వివేకానందస్వాములవారికీ జై 'అని కేక వేశాడు.

నేను—మన రామేశానికి ఈ చిన్న వయసులోనే ఇంత నిగ్రహం కలగట మనేది చాల ప్రశంసించతగిన విషయం. గాంధి వంటి మహాత్ముడుకూడా సంసారసుఖం అనుభవించి, బిడ్డల్నికని, చివరకు బ్రహ్మచర్య వ్రతం అవలంబించాడు.

శాస్త్రి—కాని మన రామేశానికి శంకరాచార్యులు వివేకానందుడు, ఆంజనేయులు మొదలైనవాళ్ళ 'లిస్టు'లో చేరదామని కదూ ఉద్దేశం !

నేను—మనవాడు ఏ లంబాడిపిల్ల కనిపించినా గంటన్నర చూచే రకం. ఈయన బ్రహ్మచర్య వ్రతం తుద వెళ్ళగలడనే నమ్మకం నాకు లేదు కాబట్టి వివాహమాడి, పిల్లల్నికంటూనే వసిష్ఠుడిలాగ బ్రహ్మచారి అనిపించుకోటానికి ప్రయత్నిస్తే బాగుంటుందని అతనిమేలు కోరినవాణ్ణి కనుక సలహా యిస్తున్నాను.

శాస్త్రి—సరేలే. నువు మరీ కష్టమైనపని చెప్పావు. 'నాతిగల బ్రహ్మచర్యము నాతరమూ పూటగడప' అని పెద్దలు ఎంత అనుభవంమీద చెప్పారు!

నేను—మనం ఇన్నివిధాల తర్కించుకుంటున్నాంకాని రామేశం ఉద్దేశం వేరేమో అసలు. 'నాకు పెండ్లిమీద సరదా లేదోయ్' అన్న ఆయనమాటకు 'నాకు అతిశీఘ్రంగా పెండ్లాడాలని ఉందోహో' అని కాదు కదా 'విధి నిషేధరూపంబు భావించియున్న- విధియ యగు వ్యంగ్యవాసనా విలసనమున' అన్నట్టు !

శాస్త్రి—ఔను. అదిన్నీ ఆలోచించవలసిన విషయమే. ఏమి, రామేశం ? అంతేనా ?

---

## నవ్వు

నవ్వు మానవుని స్వాతంత్ర్యప్రకటనకు చిహ్నము. తన కష్టాలకు తాను దాసుడనుకానని మానవుడుచేసే సుందర సూచన నవ్వు.

—*Callisthenes*

ఈప్రపంచంలో మానవుడుతప్ప మరి ఏజంతువుకాని నవ్వలేదు

మణులు, వజ్రాలు కళ్లు మిరుమిట్లు గొల్పేటట్లు ప్రకాశించవచ్చు. కాని నవ్వేటప్పుడు మానవుని కళ్ళల్లో కనిపించే ప్రకాశంలోని దివ్య [illegible] రాళ్ళకాంతిలో లేదు.

పుష్పాలు నవ్వలేవు. నవ్వులేనిదే అలంకారం వాటికి లేదు

అది మానవుని జన్మహక్కు. ప్రేమభావం ధరించే రంగు అది.

ముఖంఅనే గవాక్షంలోని వెలుతురు అది. ఆగవాక్షంద్వారా హృదయం తన ఆనందాన్ని, ఆమోదాన్ని తెలుపుతుంది.

నవ్వులేని మొగం వికసింపలేక తొడిమలోనే ఎండిపోయిన మొగ్గవంటిది.

హాసము పగటివంటిది. గంభీరత రాత్రివంటిది. మృదుహాసము ఆరెంటిని అనుసంధించే ఉషఃకాలమువంటిది.

—*Henry Ward Beecher*

రామే—అబ్బాయిలూ! మీ రెంతేనా వేళాకోళం చేయండి. నాకు కోపంలేదు. నావంటి ఉత్తమాశయాలు కలవాళ్లు మీలాంటి తుచ్ఛుల పరిహాసానికి పాత్రులవటం లోకం తరహా. విజ్ఞానంఇచ్చి ఒక అనాధబాలిక జీవితానికి వికాసం కల్పించాలనే నాసంకల్పం చెదరదు. అందుకు మిమ్మల్ని నేను కోరే దేమంటే—ఆ పిల్ల నిక్కడికి రప్పించిన తర్వాత విశ్వనాథం హిందీ నేర్పాలి, శాస్త్రి సంస్కృతాంధ్ర గ్రంథాల్ని చదివించాలి. నేను సంగీతం నేర్పుతా ననుకోండి. [నావేపుచూచి] మరి నువ్వేం నేర్పుతావు?

శాస్త్రి—ఆవిడ ఏ అర్ధరాత్రప్పుడో గుడిసెమీద దెబ్బతీసి లేచిపోకుండా ఆయన వేదాంతం నేర్పుతాడు.

నేను—పోనీ నా వేదాంతం అలాగ ఉపయోగపడ్డా కొంతవరకు సంతోషమే. కాని ఆపిల్లను రప్పించితే మనకు కలిగే లాభాలూ, నష్టాలూ ఒకసారి లెక్క వేసుకుందాం మొదట.

శాస్త్రి—ముఖ్యంగా మనకు హోటలుభోజనం తప్పుతుంది.

నేను—కాని 'కౌపీన రక్షణార్థమయం పటాటోపః' అన్నట్టు ఆమె మూలంగా లేనిపోని సంసారపుగొడవంతా నెత్తిన చుట్టుకుంటుం దేమో మనకు?

విశ్వం—అది అలావుండగా, మనం వెయ్యేండ్ల పూజారులం. ఆమెకు కాపలాకాస్తూ ఇంట్లో కూచోము. ఊళ్ళో రౌడీమూక కావలసినంత. ఒక వయసుపిల్ల ఇక్కడ ఉన్నట్టు పసిపట్టారంటే—

శాస్త్రి—నీ పిరికిమాటలు మానెయ్యవోయి విస్సయ్యా! వీళ్ళ

---

## పెళ్లి · పెద్దల సుద్దులు

పెళ్ళాడిన మరుక్షణంనుంచీ స్త్రీ చిత్తవృత్తిలో చిత్రమైన పరివర్తనం వస్తుంది. ఆమె మంచిగుణాలన్నీ మాయమైపోతాయి.

—*Buller*

స్త్రీ పురుషుల నడుమ జరిగే సంయోగాన్ని న్యాయసమ్మత మొనర్చేది పెళ్లి.

—*M. Arlen*

పెళ్లి అనేది పంజరంవంటిది. బయట వున్నవారికి లోపలికి దూరాలని వుంటుంది. లోపల వున్నవారికి బయటపడాలని వుంటుంది.

—*Montaigna*

పెందరాళే ప్రేమించి ఆలస్యంగా పెళ్ళిచేసుకోవడం అనేది భరతపక్షి సంగీతాన్ని పొద్దున్నే విని దానిని రాత్రి కూరవండుకు తిన్నట్లుగా వుంటుంది.

—*Richter*

పెళ్ళి కత్తెరవంటిది. విడిపోవడానికి వీలులేకుండా కత్తెరలో రెండు కాడలు బంధింపబడి వుంటాయి. ఆకాడలు తరచు ఒకదానికి ఒకటి పెడ తోలుగుతూ వుంటాయి. కాని వాటినడుమకు వచ్చే ప్రతి వస్తువుని అవి కత్తిరించివేస్తూ వుంటాయి.

—*Sydney Smith*

---

## బాలానామ్ రోదనమ్ బలమ్

చిన్న ఊపిరితిత్తుల్ని పెద్దవిగా చేయడానికిన్నీ, సన్నగా పలికే కంఠాల్ని బిగ్గరా పలికే కంఠాలుగా చేయడానికిన్నీ ప్రకృతిమాత చిన్నబిడ్డలు తరుచు ఏడ్చేటట్లుగా చేస్తుంది.

చిన్నబిడ్డలు అకారణంగా దినదినమూ అప్పుడప్పుడు ఏడుస్తూ వుంటారు. వారి ఊపిరితిత్తులు, కంఠము దృఢపడడానికి ప్రకృతిమాత వారికి ఉపదేశించిన దేహపరిశ్రమ అది.

అయితే ఏడవడం మొదలు పెట్టగానే తల్లి పరుగెత్తుకువచ్చి ఊరుకో పెట్టడానికి ఏదో లంచం ఇచ్చి లాలిస్తే బిడ్డలకు లంచగొండితనం బాగా అలవాటు అవుతుంది. అప్పటినుంచి లంచంకోసం చీటికి మాటికి ఏడుపు మొదలు పెడతారు.

దేహపరిశ్రమగానూ, లంచాలు పొందేటందుకున్నూ మాత్రమే కాకుండా పిల్లలు పెద్ద చప్పుడు విన్నప్పుడు, కింద పడతామేమో అనే భయం వేసినప్పుడు, ఇంకా యీరీతి భయాలు వేసినప్పుడు ఏడుస్తారు.

ఏమైనా చిన్నపిల్లలు ఏడవడం అవసరం.

అట్లా అని వారు పొరుపడితే మాట్లాడక ఊరుకోకూడదు. డాక్టరుకు చూపించి కారణం కనుక్కొని తగు చికిత్స చేయాలి.

రౌడీతనం, గౌడీతనం నా ముందు పనికిరాదు.

నేను—ఔను. మనవాడి వీరత్వం లోకవిశ్రుతమైనదే. పిలక ఝూడించాడంటే వాళ్ళంతా పదిమైళ్ళు పారిపోతారు. కాని ఆ అమ్మాయికే అపరబుద్ధి పుడితే? మనం ఇంటలేనప్పుడు ఆమె కిటికీవద్ద కూచుని వీధిన పోయే యువకులకు దృక్-దూతికలతో ప్రణయ సందేశాల్ని పంపుతూంటుందేమో?

శాస్త్రి—అందుకేగా నీ వేదాంతాన్ని సహాయం అడుగుతున్నాం. అయినా మనం వెర్రి పుల్లాయలం కాదుగదా!

విశ్వ—అంటే మన శాస్త్రిలవారికి ఆ అమ్మాయిని తప్పకుండా పిలిపించాలనే ఉబలాటంగా ఉన్నట్టుంది.

శాస్త్రి— తప్పకుండా పిలిపించవచ్చు. ఏమీ పరవాలేదు.

చివరకు పిలకశాస్త్రిగారి బలవంతంమీదనే రామారావు ఆపిల్ల మేనమామకు ఉత్తరంరాశాడు. వెంటనే పిల్లను పంపించమనీ, చక్కగా సంగీతం సాహిత్యం నేర్పించి సినీమా ప్రపంచంలో ప్రవేశపెడతాననీ, ఏనాడు ఏరైల్లో పంపించేదీ ముందుగా ఉత్తరం రాయమనీ.

ఉత్తరం పిలకశాస్త్రి స్వయంగా పోస్టులో వేసి వచ్చాడు.

జవా బెప్పుడు వస్తుందా అని ఉవ్విళ్లూరుతూ క్షణం యుగంగా గడుపుతున్నాడు శాస్త్రి. ఆ అమ్మాయి వచ్చేలోపుగానే పెద్ద యిల్లొకటి వేరే అద్దెకు తీసుకుని, బియ్యం నెయ్యి వగైరా సామానులన్నీ తెచ్చి పడేయాలని కూడా ఆలోచించాడు. కాని ఆపనులన్నీ ఆవిడ వచ్చినతర్వాతనే చేయవచ్చు, తొందరపడటం దేనికని మేము హితోపదేశం చేసినతర్వాత శాంతించాడు.

చివర కాపిల్ల మేనమామ జవాబు రాశాడు. వెయ్యిరూపాయలు—రామారావుగారు స్నేహితులు కాబట్టి ఆఖరు బేరం ఎనిమిదివందలయినాసరే వెంటనే పంపించేట్టయితే పిల్లను మావశం చేస్తాననీ, తరువాత ఆమె సినీమాల్లో వేషం వేసేటప్పుడు మాకు వచ్చే లాభంలో ఏమీ అడగననీ, డబ్బుకోసం ఎదురు చూస్తూంటాననీ రాశాడు.

ఎక్కడ తెస్తాం అంతసొమ్ము! ఆశ వదలుకోవలసి వచ్చింది. మాకేమంత అనిపించలేదుగాని శాస్త్రిః మాత్రం చాల విచారించాడు.

* * *

మన కిక పెండ్లి కాదేమో అని దిగులుపడుతూండే వాళ్ళకు పాలఘాటు అయ్యర్లు వధువులను అమ్మి కొంత దేశసేవచేస్తూ ఉన్నారు. ఇప్పుడు కొత్తగా సినీమాల్లో వేషాలు వేసేందుకుగాను ఆడపిల్లలను అమ్ముకోవటంకూడా అమలులోకి వచ్చేలా ఉంది.

# 'వెలుగులో నేను'

ఒకమహాజ్యోతి ఆవరించుకొనినన్ను
ఒక నవాలోకమునకు తీసుకొనిపోయె,
కాంచినాడ నానంద సౌఖ్యాల నచట.
కాంచినాడను సౌందర్య కాంతు లచట,
అచటివారలు సౌందర్య మనుభవించి
పూజచేతురు దానినెప్పుడునుకూడ,
అచటివారలతో మాటలాడినాను-
అచటివారల ఆతిధ్య మందినాను-
ఎల్లకాలమ్ము నే నచ్చటే వసింప
కోర్కె జనియించె;
ఎటులు నాకోర్కె తీరు!
ఈ అవని నన్ను వీడునే, ఎన్నడైన?

—పన్యాల వేంకటరంగనాధరావు.